షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 27 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



# వ్యవసాయం వెన్నెముకగా..

## జయ జయహే తెలంగాణ గీతం

## దావోస్ ఒప్పందాలతో రాష్ట్రం ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది

- పరేడ్ గ్రౌండ్స్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- జూబ్లీహిల్స్ నివాసంలో జాతీయ జెండాను ఎగురవేసిన సీఎం రేవంత్ రెడ్డి
- సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించింది
- సర్వే ఆధారంగా కొత్త విధానాలను ప్రభుత్వం రూపొందిస్తుంది
- తెలంగాణ యువత ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం బాటలు వేస్తోంది
- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

*"ప్రజా ప్రభుత్వం తెలంగాణ సంస్కృతికి పెద్దపీట వేస్తుంది. అందెశ్రీ రాసిన జయజయహే గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించాం. వ్యవసాయం రాష్ట్ర ఆర్థికరంగానికి వెన్నెముక. 25 లక్షల మందికి పైగా రైతుల రుణాలు మాఫీ చేశాం. ప్రజాప్రభుత్వం కర్షకులకు రైతు భరోసా అందిస్తోంది. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వనున్నాం."*

– జిష్ణుదేవ్ వర్మ, గవర్నర్

3




## హైదరాబాద్‌లో

# హెల్త్ హబ్

- అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు
- శంషాబాద్ పరిసరాల్లో హెల్త్‌టూరిజం హబ్
- విదేశీ రోగులకు అనుగుణంగా ఏర్పాటు
- స్థలాలకోసం అధికారులు కసరత్తు

# త్వరలోనే సన్నబియ్యం

- కాంగ్రెస్ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదు
- ఏళ్ల తరబడి ఎన్నో పథకాలను అన్నదాతల కోసం కాంగ్రెస్ అమలు చేసింది
- భూమికి, విత్తనానికి ఎలాంటి అనుబంధం ఉంటుందో.. అదే స్థాయిలో రైతుకు కాంగ్రెస్ పార్టీకి అంతటి అనుబంధం ఉంది
- ప్రతీ నియోజకవర్గంలో 3,500 ఇళ్లు .. రైతు భరోసా, రేషన్ కార్డులు మార్చ్ 31 దాకా రాష్ట్రంలోని ప్రతీ లబ్ధిదారుడికి అందజేస్తాం
- పేదలంతా ఎక్కడున్నా రేషన్ కార్డు తీసుకోండి
- ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల పంపిణీని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి




**నారాయణపేట జిల్లా:**

తెలంగాణ రాష్ట్రంలో నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ మేరకు నారాయణపేట జిల్లా కోస్గి మండలం చంద్రవంచలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి నాలుగు పథకాలను ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన రూ.11.80 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. 734 మందికి రైతు భరోసా చెక్కులను రేవంత్ పంపిణీ చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏళ్ల తరబడి ఎన్నో పథకాలను అన్నదాతల కోసం కాంగ్రెస్ అమలు చేసిందని అన్నారు. భూమికి, విత్తనానికి ఎలాంటి అనుబంధం ఉంటుందో.. అదే స్థాయిలో రైతుకు కాంగ్రెస్ పార్టీకి అంతంటి అనుబంధం ఉందని తెలిపారు. నేడు నాలుగు సంక్షేమ పథకాలను రాష్ట్రానికి కొడంగల్ నుంచి అంకితం చేస్తున్నామన్నారు. ప్రతీ నియోజకవర్గంలో 3,500 ఇళ్లు .. రైతు భరోసా, రేషన్ కార్డులు మార్చ్ 31 దాకా రాష్ట్రంలోని ప్రతీ లబ్ధిదారుడికి అందజేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. నారాయణపేట జిల్లా కోస్గి మండలం - మిగతా3లో

# ఘనంగా గణతంత్ర వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి
- బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులు, పినాక మల్టీబ్యారెల్ రాకెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.
- సైనిక అమరవీరులకు మోదీ నివాళి





## 100వ ప్రయోగానికి

# ఇస్రో సిద్ధం!

- ప్రయోగ వేదికపైకి జీఎస్ఎల్‌వీ 15ఎఫ్ రాకెట్!
- జీఎస్ఎల్వీ–ఎఫ్15 రాకెట్‌ను నింగిలోకి పంపనున్నది
- ఈ రాకెట్ ద్వారా ఎన్వీఎస్–02 ఉపగ్రహాన్ని భారత్ స్పేస్‌లోకి పంపనున్నది
- ప్రయోగం సందర్భంగా కౌంట్‌డౌన్‌లో మూడురోజుల కంటే తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉందని ఇస్రో పేర్కొంది.

## కేసీఆర్ పేరు తీయకుండా

# ఒక్క ఉపన్యాసం అన్న ఇచ్చావా

- సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు సెటైర్లు
- గజ్వేల్ రూపు రేఖలు మారినాయని.. ఎన్నిరోజులైనా గజ్వేల్ చరిత్రలో మీ పేరు నిలిచిపోతుంది
- కాంగ్రెస్ ఏడాది పాలనలో ఒక్క పనైనా జరిగిందా
- కాంగ్రెస్ వచ్చింది.. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి బంద్ అయిపోయింది



**గజ్వేల్**

కేసీఆర్ పేరు తీయకుండా ఒక్క ఉపన్యాసం అన్న ఇచ్చినవా అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు. దావోస్ పోతే కూడా కేసీఆర్ యాది కోస్తున్నాడు నీకు అని అన్నారు. ఎంత సేపు ప్రతిపక్షాలను తిట్టుడు.. కేసీఆర్ ను తిట్టుడు తప్పా చేసిందేమి లేదంటే అది మీకు పరిపాలన చేతగాని తనానికి పరాకాష్ట అని విమర్శించారు. అప్పుడేమో దేవుళ్ల మీద ఒట్టు పెట్టి ముక్కోటి దేవుళ్లను మోసం చేసిండని.. ఈ రోజేమో గణతంత్ర దినోత్సవం సాక్షిగా అందరికీ ఇస్తానని చెప్పి మళ్ళీ కొందరికే అని అంబేద్కర్‌ను - మిగతా3లో

# ఎస్ కె ఎం ఆధ్వర్యంలో ఆలేరులో బైక్ ర్యాలీ

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 26:** మోడీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లో ఆదివారం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వామపక్ష రైతు సంఘాల నాయకులు కేమిడి ఉప్పలయ్య కళ్లెపు అడివయ్య బేజాడి కుమార్ చెక్క వెంకటేష్ పిక్క గణేష్ లు మాట్లాడుతూ రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో సంవత్సరం పాటు రైతులు ఢిల్లీ నగరాన్ని చుట్టుముట్టి ఆందోళనలు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రైతులకు మోడీ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని కానీ ఇప్పటి వరకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోక పోవడం శోచనీయమన్నారు. అధికారంలోకి ఏ పార్టీ వచ్చినా రైతుల సమస్యలు పెండింగ్ లోనే ఉంటున్నాయని దీంతో రైతులు తీవ్రంగా నష్టాల పాలై ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి



నెలకొన్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు మద్దతు ధర చట్టాన్ని అమలు చేసి రుణ విమోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిరబోయిన రాజయ్య మామిడాల బాల మల్లేష్ ఇక్కిరి సహదేవ్ తెడ్డు ఆంజనేయులు శంకరయ్య గొట్టి పాముల రాజు నమిలె అంజిబాబు గడ్డం నాగరాజు తలారి వెంకటేష్ కళ్లెపు చంద్రయ్య చిరబోయిన కొమురయ్య సుంచు రాములు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డు లో గణతంత్ర వేడుకలు

# నిర్వహించిన నూతన కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి

**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి జనవరి 26:** హనుమకొండ జిల్లా కమలా పూర్ మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా కమలా పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ భారత రాజ్యాంగం కన్నా గొప్ప గ్రంథం ఏదీ లేదని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం అమలైన రోజు కన్న గొప్ప పండుగ ఏదీ లేదని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రాసిన విధంగా భారతదేశంలో కుల మత స్త్రీ పురుష భేదం లేకుండా అందరూ సమానంగా ఉండాలని ఆమె ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్



కమిటీ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య డైరెక్టర్ లు సముద్రాల కృష్ణ గట్టు శ్రీధర్ ,జనగాని శివకృష్ణ, వంటకాల అనిల్ రెడ్డి, చకిలం దయాకర్, యాకోబు పాషా,నెగ్గుల లింగయ్య, కిన్నెర కృష్ణమూర్తి, అకినపల్లి భిక్షపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు పుల్లూరి శ్రీనివాసరావు శనిగరం రమేష్ అనిల్ శివ సునీల్ మార్కెట్ సూపర్ వైజర్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుల మత బేధాలు లేని ఏకైక దేశం భారతదేశం

**– గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్ మాట్ల రాజీవ్ కుమార్**

**రాజవీరు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ లో ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రైటర్ మాట్ల రాజీవ్ కుమార్**

షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి జనవరి 26 హనుమకొండ జిల్లా కమలా పూర్ మండల కేంద్రంలోని రాజవీరు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. అనంతరం గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్ మాట్ల రాజీవ్ కుమార్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఇలాంటి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఇంకా ఎన్నో గొప్పగా జరుపుకోవాలంటూ మరియు దేశ సేవలో ఎన్నో సేవలు అందించే జవాను లను మరియు దేశానికి వెన్నుముక అయిన రైతులను ఎల్లప్పుడూ గౌరవ ప్రదంగా



చూడాలని జై జవాన్ జై కిసాన్ అనే నినాదాలు చేస్తూ మన రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కలలు కన్న మానవత్వ సమాజ నిర్మాణానికి అందరం కట్టుబడి ఉండాలని



ఆయన ఆకాంక్షించారు.ఆయన ఆలోచన విధానాలలో యువత నడుచుకోవాలని ఆయన ప్రాధేయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, విద్యార్థి విద్యార్థినిలు మరియు గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి జనవరి 26:** అడ్డ గూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయి పంచి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలే బోయిన లింగయ్య యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇటకాల చిరంజీవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెంల సాగర్, కో ఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య, బాలెంల సైదులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అడ్డ గూడూరు లో ఘనంగా

# 76 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి జనవరి 26:** అడ్డ గూడూరు మండల కేంద్రంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో శేషగిరిరావు, ఎంపీడీవో కార్యాలయంలో శంకరయ్య, పోలీస్ స్టేషన్ లో ఎస్సై నాగరాజు, కో ఆపరేటివ్ బ్యాంకులో కొప్పుల నిరంజన్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భరత్ రాథోడ్, వెటర్నరీ హాస్పిటల్ లో అనిల్ కుమార్ రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో పాండురంగ చారి జెండా ఆవిష్కరించారు. అదే విధంగా వివిధ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పోలే బోయిన లింగయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, బిజెపి పార్టీ కార్యాలయంలో ననుబోతు సైదులు జండా



ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు పలు రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఉద్యోగులు గా ప్రశంసా పత్రాలు అందుకున్న పి వెంకటేశ్వరరావు శైలజ లు

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 26:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా మేడిపల్లి గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు రావు ఉపాధ్యాయురాలు శైలజ లకు అందించారు ఈ సందర్భంగా



వెంకటేశ్వర్ రావు ను శైలజ లను పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ, పిఈటీ నిరంజన్ ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు

## పద్మశాలి సేవా సంఘంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 26:** పెద్ద పాపయ్యపల్లి గ్రామంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు సంగెం సత్యనారాయణ జెండా ఆవిష్కరించారు తదనంతరం పద్మశాలి సంఘం సభ్యులకు గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు





సంఘంలో కులభాంధవులతో మాట్లాడుతూ పద్మశాలి సంఘం ఏర్పడి 20 సంవత్సరాలు పూర్తి చేసుకుంది ఇక ముందు కూడా ఇలాగే ఐక్యతతో ఉండాలని అన్నారు . ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక , గౌరవ అధ్యక్షులు సంగెం అయిలయ్య, సలహాదారులు సుంకెనపల్లి శ్రీనివాస్, తలకొక్కుల శ్రీనివాస్ కొక్కుల రవిందర్ ఉపాధ్యక్షులు సంగెం మల్లయ్య ప్రధాన కార్యదర్శి సుంకెనపెల్లి రాజేష్, సహాయ కార్యదర్శి కుసుమ రాజమౌళి, కోశాధికారి బొల్లు లింగమూర్తి,లీగల్ అడ్వైజర్ సుంకెనపెల్లి రాము కార్యవర్గ సభ్యులు సంగెం శ్రీధర్ (రైస్ మిల్),కుసుమ రాజకుమార్, కుసుమ ఈశ్వర్ ,కొక్కుల సుధాకర్,చిదురాల చంద్రమౌళి, తలకొక్కుల హరిప్రసాద్, తలకొక్కుల సమ్మయ్య,గుండేటి సమ్మయ్య జడల మోహన్ వేముల శ్రీనివాస్, సంగెం కృష్ణమూర్తి కుల సంఘం పాల్గొన్నారు.


## బాధిత కుటుంబానికి కంతుల శంకర్ బియ్యం అందజేత



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 26:** ఇటీవల మరణించిన తోట సిద్దయ్య కుటుంబానికి బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్ ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. బిజెవైఎం వెన్ను దన్నుగా నిలుస్తుందని అన్ని విధాలా ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డెమాను నరేందర్ బూత్ అధ్యక్షుడు ఎగ్గిడి సిద్ధులు మైనార్టీ మోర్చా నాయకుడు ఎండి మక్షుద్ బింగి భాను గౌర సాయి కంతుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో సమరయోధుల త్యాగ ఫలం.. నేటి మన గణతంత్ర దినోత్సవ సంబురం

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**





**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 26:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ మున్సిపల్ ఆఫీస్, మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ కాప్రా మున్సిపల్ ఆఫిస్ ఎ ఎస్ రావు డివిజన్ పరిధిలోని జై జవాన్ కాలనీ లోని గణతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొని జండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, అనంతరం భారత రాజ్యాంగం దాని గొప్పతనం గురించి వివరించారు . ఈ కార్యక్రమం లో డీసీలు జగన్ ఆంజనేయులు అధికారులు కార్పొరేటర్లు , గీత ప్రవీణ్ ముదిరాజ్, దేవేందర్ రెడ్డి, శిరీష సోమ శేఖర్ రెడ్డి , ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్లు గొల్లురి అంజయ్య, కొత్త రామారావు, శ్రీనివాస్ రెడ్డి, పావని రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి లు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 25:** ఉప్పల్ నియోజకవర్గ మీర్ పేట్ హెచ్ బి కాలనీ ఫోర్త్ డివిజన్ లో గల కమాన్ దగ్గర జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ నిర్మల మహేందర్ పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ



రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని ఔన్నత్యాన్ని తెలియజేశారు అంతే కాకుండా భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన దినాన్ని భారతీయులంతా సగర్వంగా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు తో జరుపుకోవాలని మరియు అన్ని వర్గాల సామాజిక న్యాయం పెంపొందించే విధంగా రాజ్యాంగం రచించినటువంటి అంబేద్కర్ ను ముసాయిదా కమిటీ సభ్యులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ హెచ్.పీ కాలనీ ఫోర్త్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లికార్జున్, శ్రీనివాస్, వెంకటేష్, సురేష్, నరేంద్ర, కిషోర్ రాజేష్, నిర్మల జానీ తదితరులు పాల్గొన్నారు

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 25:** ఉప్పల్ నియోజకవర్గ మీర్ పేట్ హెచ్ బి కాలనీ ఫోర్త్ డివిజన్ లో గల కమాన్ దగ్గర జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ నిర్మల మహేందర్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని ఔన్నత్యాన్ని తెలియజేశారు అంతే కాకుండా భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన దినాన్ని భారతీయులంతా సగర్వంగా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు తో జరుపుకోవాలని మరియు అన్ని వర్గాల సామాజిక న్యాయం పెంపొందించే విధంగా రాజ్యాంగం రచించినటువంటి అంబేద్కర్ ను ముసాయిదా కమిటీ సభ్యులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని వారు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మీర్ పేట్ హెచ్.పీ కాలనీ ఫోర్త్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లికార్జున్, శ్రీనివాస్, వెంకటేష్, సురేష్, నరేంద్ర, కిషోర్ రాజేష్, నిర్మల జానీ తదితరులు పాల్గొన్నారు

## 76వ గణతంత్ర దినోత్సవానికి హాజరైన మాజీ జిహెచ్ఎంసి కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య

**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి:** ఉప్పల్ నియోజకవర్గం మీర్ పేట్ హెచ్ బి కాలనీ ఫోర్త్ డివిజన్ లో గల కమాన్ దగ్గర జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భారాస రాష్ట్ర నాయకులు జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని ఔన్నత్యాన్ని తెలియజేశారు అంతే కాకుండా భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజున భారతీయులంతా సగర్వంగా స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు తో జరుపుకోవాలని మరియు అన్ని వర్గాలకు సామాజిక న్యాయం పెంపొందించే విధంగా రాజ్యాంగం రచించిన అంబేద్కర్ మరియు ముసాయిదా కమిటీ సభ్యులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని వారు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మీర్పేట్ హెచ్.పీ కాలనీ ఫోర్త్ డివిజన్ సీనియర్ నాయకులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## కుల మత బేధాలు లేని ఏకైక దేశం భారతదేశం- గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్ మాట్ల రాజీవ్ కుమార్

**బి రాజవీరు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ లో ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రైటర్ మాట్ల రాజీవ్ కుమార్**



**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి జనవరి 26:** హనుమకొండ జిల్లా కమలా పూర్ మండల కేంద్రంలోని రాజవీరు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్ మాట్ల రాజీవ్ కుమార్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఇలాంటి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఇంకా ఎన్నో గొప్పగా జరుపుకోవాలంటూ మరియు దేశ సేవలో ఎన్నో సేవలు అందించే జవాను లను మరియు దేశానికి వెన్నుముక అయిన రైతులను ఎల్లప్పుడూ గౌరవ ప్రదంగా చూడాలని జై జవాన్ జై కిసాన్ అనే నినాదాలు చేస్తూ మన రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కలలు కన్న మానవత్వ సమాజ నిర్మాణానికి అందరం కట్టుబడి ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఆయన ఆలోచన విధానాలలో యువత నడుచుకోవాలని ఆయన ప్రాధేయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, విద్యార్థి విద్యార్థినిలు మరియు గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అడ్డ గూడూరులో కబడ్డీ క్రీడోత్సవాలను ప్రారంభించిన ఎంపీడీవో శంకరయ్య తహశీల్దార్ శేషగిరిరావు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి జనవరి 26 :**అడ్డ గూడూరు మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ మైదానంలో ఉమ్మడి నల్లగొండ, వరంగల్, జిల్లాల గ్రామీణ స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు క్రీస్తు శేషులు కత్తుల లింగరాజ్ యాదవ్ జ్ఞాపకార్థంగా 2016- 2017 అడ్డ గూడూరు ఎస్ఎస్సి బ్యాచ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ క్రీడోత్సవాలను అడ్డ గూడూరు ఎంపీడీవో శంకరయ్య, తహశీల్దార్ శేషగిరి రావు లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడ్డ గూడూరు స్పెషల్ ఆఫీసర్ కృష్ణ,పోలీస్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పూల పెల్లి సోమిరెడ్డి, గూడెపు పాండు, అడ్డ గూడూరు మండలం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి, కడారి రమేష్, గూడెపు పరమేష్, మారి శెట్టి మల్లేష్, నాగుల పల్లి రమేష్, వరిగడ్డ లోకేష్, కీర్తిశేషులు కత్తుల లింగరాజ్ యాదవ్ కుటుంబ సభ్యులు కమిటీ నిర్వాహకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## లబ్ధి దారులకు సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను అందజేసిన మండల అధికారులు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి జనవరి 26:** అడ్డ గూడూరు మండల పరిధిలోని మానాయకుంట గ్రామంలో ఆదివారం ప్రజా పాలనలో భాగంగా నాలుగు సంక్షేమ పథకాలను అధికారులు ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లు 83 మందికి, రైతు భరోసా 16 మందికి రేషన్ కార్డులు 103 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 16 మందికి మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషగిరిరావు ఎంపీడీవో శంకరయ్య, స్పెషల్ ఆఫీసర్ కృష్ణ, ఎంపీఓ ప్రేమలత, డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ, వ్యవసాయ అధికారి పాండురంగాచారి, ఏఈఓ లు నవనీత, అక్షర, ఆర్ఐ ఉపేందర్ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# చదువుతో జ్ఞానం వస్తే విజయం మన సొంతమవుతుంది.







**టీజేయూ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్**


**- మొదటి, రెండవ ర్యాంక్ విద్యార్థులు అవంతిక, దీపిక లకు రమాకాంత్ నగదు బహుమతి అందజేత**

**- సిద్దార్థ విద్యాలయం లో ఘనంగా రిపబ్లిక్ డే సెలబ్రేషన్స్**

**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి జనవరి 26** హనుమకొండ జిల్లా కమలా పూర్ మండల పరిధిలోని కన్నూర్ గ్రామం లో సిద్దార్థ విద్యాలయం లో 76 వ రిపబ్లిక్ డే ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ఆట పాటలతో ఆ పాఠశాల మార్మోగింది. విద్యార్థుల ఉపన్యాసాలు తల్లిదండ్రుల్లో సంతోషాన్ని నింపాయి. ఈ సందర్భంగా సిద్దార్థ విద్యాలయం ప్రిన్సిపాల్ దొమ్మటి రమేష్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు, క్రమ శిక్షణ, సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించి వారిలో సేవా గుణాన్ని అలవార్చుకునేలా చేస్తామని, అలాగే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కమలా పూర్ టీజేయూ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్, మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు మరియు గ్రామానికి, తాము చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తేవాలని అన్నారు. అలాగే చదువుతో ఏదైనా సాధ్యమే అని చిన్నప్పటి నుండే చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు.సిద్దార్థ విద్యాలయం లో నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మొదటి ర్యాంక్ వచ్చిన ఈదునూరి అవంతిక రెండవ ర్యాంక్ వచ్చిన దాకూరి దీపిక లకు రమాకాంత్ నగదు బహుమతి అందజేశారు. పంచాయితీ కార్యదర్శి రాజు మాట్లాడుతూ సిద్దార్థ విద్యాలయం లో చదువుకునే విద్యార్థులు క్రమ శిక్షణ తో ఉన్నారని, మంచి చదువులు చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని అన్నారు.

అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకి అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, దొమ్మటి విజయ మిల్కూరి సుష్మ, తోగరి మౌనిత, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన చెందకండి,అండగా ఉంటాం







**- హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్**

**- అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది.**

**- ధర్మరాజు పల్లి, గంద్ర పల్లి, భోగం పాడు,శ్రీరాముల పేట,దేశరాజ్ పల్లి గ్రామాల్లో అట్టహాసంగా పథకాల ప్రారంభం**

**- వర్చ్యువల్ విధానంలో ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి**

**- ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన సిఎం రేవంత్,**

**- మంత్రివర్గానికి ప్రణవ్ కృతజ్ఞత**

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి జనవరి 26** ప్రజల ఆకాంక్షలను,కలలను నెరవేర్చే నాలుగు పథకాలకు ఆదివారం అంకురార్పణ చేయడం శుభ సూచకమని ,ఇంత వరకు చరిత్రలో ఏ రాజకీయ పార్టీ,ప్రభుత్వం నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా, నూతనంగా రేషన్ కార్డుల పంపిణీ లాంటి పథకాలను ప్రారంభించిన దాఖలాలు లేవని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం రోజున హుజురాబాద్ మండల పరిధిలోని ధర్మరాజు పల్లెలో నాలుగు పథకాలకు సంబంధించిన ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు పథకాలు ప్రతి ఒక్కరికి అందజేస్తామని దీనిపై ప్రజలకు ఎవరికి ఆందోళన అవసరం లేదని,అర్హులైన ప్రతి లబ్ధిదారినికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని తెలిపారు.ఒకే రోజు నాలుగు ప్రజలకు ఉపయోగపడే పథకాలు ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వర్గానికి హుజురాబాద్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే విధంగా మార్చి 31 తారీఖు లోపు అన్ని గ్రామాల లబ్ధిదారులకు పట్టాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హలో మాదిగ - చలో హైదరాబాద్

**లక్ష దప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం**



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి జనవరి 26** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు లక్ష దప్పులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కార్యక్రమంలో ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చంకన దప్పు వేసుకొని ఫిబ్రవరి 7న హైదరాబాద్ తరలి రావాలని మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ కుల సంఘాల నాయకులు ఆదివారం రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మారంపెల్లి శ్రీధర్ తెలియజేశారు . డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మరియు అంటరానితనం తో బాధపడుతున్న కులాలను షెడ్యూల్డ్ కులాలు గా రాజ్యాంగంలో పొందుపరిచి షెడ్యూల్డ్ కులాల్లో ఉన్న 59 ఉప కులాలు అభివృద్ధి చెందాలని విద్యా, ఉపాధి మరియు రాజకీయ రంగాలలో రిజర్వేషన్లను కల్పించడం జరిగింది. అలాంటి రిజర్వేషన్ ఫలాలు షెడ్యూల్డ్ కులాల్లోని ఒక కులానికి మాత్రమే పరిమితమవుతున్న నేపథ్యంలో రిజర్వేషన్ ఫలాలు షెడ్యూల్డ్ అన్ని ఉప కులాలకు జనాభా ప్రాతిపదికన అందాలనే సామాజిక న్యాయం కొరకు ఎస్సీ వర్గీకరణ చేయాలని గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నిరంతర పోరాటం చేయడం జరిగింది. నిరంతర పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ అనేది సామాజిక న్యాయం అని చెప్పి సుప్రీంకోర్టు రాష్ట్రాలు వర్గీకరణను అమలు చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న లక్ష దప్పులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంగా ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చంకన దప్పు వేసుకొని హైదరాబాదు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ కుల సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు, న్యాయవాది ఎర్ర రమేష్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మారంపెల్లి శ్రీధర్, ఎంఆర్పి ఎస్ జిల్లా నాయకులు మొర్తాడ్ రాజశేఖర్, ఓబులాపూర్ కుల సంఘం పెద్ద మనుషులు కోరుట్ల రమేష్, బిడుదుల అంజి, గుడిసె రవి, కోరుట్ల భాను ప్రకాష్, కోరుట్ల రాకేష్, బద్దెన రాజం ,బద్దెన చిన్న సాయన్న, కోరుట్ల పోచయ్య లు పాల్గొన్నారు.

## శ్రీరంగాపురం మండలంలో వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 26:** శ్రీరంగాపురం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని పాఠశాలల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో మురళి కృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గణతంత్ర దినోత్సవ సందేశం ఇచ్చారు శ్రీరంగాపురం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థుల చక్కటి ఉపన్యాసాలు,దేశభక్తి గీతాలు,నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నయని పాఠశాల ఉపాధ్యాయులు మోహన్ రాజ్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసంతం పురం రాజు,దామోదర్ బాబు,సమ్రీన్ బేగం,శ్రీనివాసులు,తస్లీం బేగం, చంద్రశేఖర్ అంగన్వాడీ టీచర్లు,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

– రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం మండలం ప్రతినిధి జనవరి 26:** పేద కుటుంబాల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి శ్రీరంగాపురం మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల అమలు ప్రారంభించడం సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు కేవలం ఎన్నికల కోసం మాత్రమే కాదని రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబాన్ని అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటుందని,ఎవరు అధైర్య పడవద్దని అందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని వారు





తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సంచిత్ గంగ్వార్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ ,సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్ , పెబ్బేరు కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కారుపాకుల వెంకట్ రాములు యాదవ్,మాజీ పెబ్బేరు టౌన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి,మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భీమారం మండల కేంద్రంలోని

# సిద్దార్ధ స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు







**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 26:** భీమారం మండల కేంద్రంలోని సిద్దార్థ స్కూల్ లో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యార్థుల ఆటపాటలు ఆకట్టుకున్నాయి. సిద్దార్థ స్కూల్ ప్రిన్సిపాల్ పల్లి కొండ గణేష్ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారి పిల్లలు స్టేజ్ పై డాన్సులు, పాటలు పాడగా చూస్తూ మురిసిపోయారు. ఐదవ తరగతి చదువుతున్న కుమ్మరి పేట గ్రామానికి చెందిన పుప్పాల ఆరోహి స్పీచ్ పలువురిని ఆకట్టుకుంది. ప్రధానోపాధ్యాయులు గణేష్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల కృషి ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని పిల్లలకు తెలిపారు. 200 వందల సంవత్సరాలు బ్రిటిష్ వారి గుప్పిట్లో నుండి 15 ఆగస్ట్ 1947లో స్వతంత్రం వచ్చిన స్వంత రాజ్యాంగం లేకపోవడంతో పరిపాలన వ్యవస్థ లేదు. డాక్టర్. అంబేద్కర్ ఆధ్వర్యంలో డ్రాఫ్టింగ్ కమిటీ వేసి పెద్దల సమక్షంలో పలు దేశాల రాజ్యాంగాలను పరిశీలించి 26 జనవరి 1950లో రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకున్నామని ఇది భారత దేశ సార్వభౌమధికారనికి ప్రతీక అని అన్నారు.

**కొండాపూర్ సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు**

కొండాపూర్ గ్రామంలో సరస్వతి శిషుమందిర్ ఎదులపురం దయాకర్ ప్రిన్సిపాల్ మేడిపల్లి గ్రామంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కుందరాపు మహేందర్ ఘనంగా గణతంత్ర దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా శిశు మందిరం నిర్వాహకులు ఎదులాపురం మేడిపల్లి మండలం విలేఖరుల ను సన్మానించారు



## ఎల్లారెడ్డి పేట మండలం లో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు




**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 26:** :76 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఎల్లారెడ్డి పేట మండలంలోని గ్రామాల్లో ఘనంగా జరిగాయి మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, పలు పార్టీల నేతలు, గ్రామాల్లోని వివిధ పార్టీల నేతలు, పలు కుల సంఘాల నేతలు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గౌరీశంకర్ జాతీయ జెండాను ఎగుర వేశారు వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో జాతీయ జెండాను ఆయా ప్రభుత్వ శాఖలకు సంబంధిత అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కాసు శ్రీనివాసరాజు, ఏ . ముత్తయ్య గౌడ్ ,ప్రధాన కార్యదర్శి అనిల్, ఉపాధ్యక్షుడు కందుకూరి రవి,కార్యదర్శులు శ్రీరామోజీ శేఖర్,కట్టెల బాబు,సంయుక్త కార్యదర్శి కులేరి కిషోర్,,ముఖ్య సలహాదారుడు బండారి బాల్ రెడ్డి,సభ్యులు బుర్కా బాబ్జి, సయ్యద్ షరీఫ్,నరేష్ రెడ్డి,దుర్గం విజయ్ బాబు, చంద్రమోహన్ రెడ్డి,రమేష్,జగదీష్,రవికాంత్ గౌడ్,మోయిజ్, లింగాల సన్ని సురేష్ యాదవ్,బెస్త నరేష్, కృష్ణ లు పాల్గొన్నారు.

## అత్యుత్తమ సేవా ప్రశంస పత్రాన్ని అందుకున్న కొత్తకోట సిఐ రాంబాబు



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండలం ప్రతినిధి జనవరి 26 :**వనపర్తి జిల్లా కొత్తకోట సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న రాంబాబు ఆదివారం అత్యుత్తమ సేవా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీసు శాఖలోని వివిధ భాగాల్లో సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా ఆయన విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి,కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ చేతుల మీదుగా ఉత్తమ అత్యుత్తమ సేవా పథకం అందుకున్నారు. కొద్ది కాలంలోనే ఉన్నతమైన స్థాయిలో పేరు సంపాదించుకున్న సిఐ రాంబాబు కు,ఈ ప్రశంస పత్రం రావడంతో స్థానిక సిబ్బంది ప్రజా ప్రతినిధులు పలు మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ పలు నేరాలు అదుపు చేయడంతో పాటు రక్షణ క్రియాత్మక రంగాల్లో వారు సాధించిన ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసి ప్రశంస పత్రాన్ని అందచేశారు

## గుండారం లో ఇందిరమ్మ

# సంక్షేమ పథకాల ను ప్రారంభించిన అధికారులు

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 26:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన నాలుగు ప్రజా సంక్షేమ పథకాలను మండలంలోని గుండారం గ్రామంలో అధికారులు లాంఛనంగా ప్రారంభించారు.. ఎల్లారెడ్డి పేట మండలం గుండారం గ్రామంలో ఇందిరమ్మ సంక్షేమ పథకాలను అధికారులు ప్రారంభించి అర్హులైన పేదలకు ప్రోసిడింగ్ కాపీలను మండల స్పెషల్ అధికారి అఫ్జల్ బేగం ఆధ్వర్యంలో అందించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మండలం లోని ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆయా పథకాలకు సంబంధించిన లబ్దిదారులకు సంబంధించిన ప్రోసిడింగ్ కాపీలు అందజేశారు. గుండారం గ్రామంలో అర్హులైన 37 మందికి రేషన్ కార్డులు ప్రోసీడింగ్స్, ఇందిరమ్మ ఇండ్ల కు అర్హులైన 208 మందికి, రైతు భరోసా 93 మందికి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 130 మందికి ప్రోసీడింగ్స్ కాపీలను మండల స్పెషల్ అధికారి అఫ్జల్ బేగం ఆధ్వర్యంలో ఎంపీడీవో జి. సత్తయ్య , రేషన్ కార్డుల ప్రోసీడింగ్స్ కాపీలు ఎమ్మార్వో బోయిని రామచంద్రం, రైతు భరోసా ప్రోసీడింగ్ కాపీలను ఏ.వో కవిత చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రోసిడింగ్ కాపీలు ఏ.పీ.ఓ కొమురయ్య లు లబ్ధిదారులకు అందజేశారు. సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారికి లబ్ది చేకూర్చడం పై లబ్ధిదారులు గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుండారం గ్రామ స్పెషల్ అధికారి మండల విద్యాధికారి, గాలి పెల్లి కృష్ణ హరి,ఎం.పీ.ఓ జోగం రాజు, గ్రామ కార్యదర్శి దేవరాజు, బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ షేక్ సబేరా బేగం-గౌస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సుడిది రాజేందర్, ఫ్యాక్స్ డైరెక్టర్ రాణవేణి లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ బానోతు రాజు నాయక్, మర్రి శ్రీనివాస్ రెడ్డి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా 76 వ

# భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండలం ప్రతినిధి జనవరి 26:** స్థానిక మున్సిపల్ కేంద్రంతో పాటు పెబ్బేరు మండలంలోని ఆయా గ్రామాల్లో 76 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. పెబ్బేరు పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ దగ్గర ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడిఓ రవీందర్,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీ ,ప్రెస్ క్లబ్ కార్యాలయం దగ్గర ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గొడుగు బాల వర్ధన్, వ్యవసాయాధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారి,ఎంఈవో జయ రాములు,సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ కోదండరాం రెడ్డి,మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ, రంగాపురం పంచాయతీ కార్యాలయం దగ్గర పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు,అధికారులు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు...రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం అమలులోకి వచ్చి పేద బడుగు బలహీన వర్గాలకు హక్కులు కల్పించిందన్నారు. మహిళలకు సమాన అవకాశాలు వచ్చాయన్నారు. ప్రస్తుత సమాజంలో యువత స్వాతంత్ర ఫలితాలను సద్వినియోగం చేసుకోవాలని మంచి మార్గంలో పయనించాలని హితవు పలికారు.అనంతరం జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు,ప్రజా ప్రతినిధులు ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మండల వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు







**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి జనవరి 26:** 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల వ్యాప్తంగా ఆదివారం రోజున గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులు స్వతంత్ర సమరయోధుల రూపాల్లో కనువిందు చేశారు. అలాగే విద్యార్థులచే ప్రదర్శించిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మల్లాపూర్ మోడల్ స్కూల్ నందు అల్లాడి శ్రీనివాస్ అనే ఒక సాఫ్ట్ వేర్ సీఈఓ పాఠశాలకు 2,30,000 విలువ గల సామాగ్రిని విరాళంగా అందజేశారు. అందుకు గాను స్కూల్ యాజమాన్యంతో పాటు విద్యార్థులు అతనికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజా ప్రతినిధులు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామసభలో ఎంపికైన లబ్ధి దారులకు ప్రొసీడింగ్స్ పత్రాల పంపిణీ





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి జనవరి 26:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలు ప్రజా పాలనలో భాగంగా ఈ నెల 21 నుండి 24 వరకు చేపట్టిన ప్రజాపాలన గ్రామ సభల్లో అర్హులైన అభ్యర్థులు ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలకు దరఖాస్తులు చేసుకున్నారు. ఈ మేరకు అర్హులైన లబ్ధిదారులకు ఆదివారం రోజున మండలంలోని కొత్త దాంరాజ్ పల్లి గ్రామంలో మొత్తం 97 కొత్త రేషన్ కార్డులు, 42 ఇందిరమ్మ ఇండ్లు, 19 ఆత్మీయ భరోసా లబ్ధిదారులకు ప్రోసిడింగ్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్ ఎంపిడివో శశి కుమార్ రెడ్డి, ఎమ్మార్వో వీర్ సింగ్, ఏవో లావణ్య, పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు వంశీ ధర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 26 :**జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ మేడిపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు మాదం వినోద్ యాదవ్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు . అనంతరం ప్రభుత్వ పాఠశాల చిన్నారులకు నోటు పుస్తకాలు పెన్సిల్స్ అందజేశారు .గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మార్కెట్ కమిటీ సభ్యులు బలగం రాజేష్, పల్లి భీమయ్య అయిత మోహన్ ముబీన్ పాషా, హన్మంతు, మార్కెట్ కమిటీ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రారంభించి లబ్ధి దారులకు మంజూరి పత్రాలను పంపిణీ



**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి జనవరి 26:** వనపర్తి జిల్లా మదనా పురం మండలం దంతనూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించి, పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు మంజూరి పత్రాలను పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ కాలనీ ఫేజ్ 2 లో ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి జనవరి 26:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ రెండవ డివిజన్ పరిధిలోని కాకతీయ కాలనీ ఫేజ్ 2 కమిటీ ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ పాల్గొని జెండా ఆవిష్కరించి కాలనీ వాసులందరికీ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, కాలనీ కమిటీ సభ్యులు, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ కు వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి 26:** గత 30 ఏళ్లుగా పంజాల ప్రతాప్ గౌడ్ వైద్య ఆరోగ్య శాఖలో అందిస్తున్న సేవలకు గాను జిల్లా ఉత్తమ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగిగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో వివిధ హెూదాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించుట లో విశేషంగా కృషిచేసిన పంజాల ప్రతాప్ డిస్టిక్ హెల్త్ ఎడ్యుకేటర్ గా ఉత్తమ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగిగా ఎంపిక చేసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పంజాల ప్రతాప్ కు జిల్లా స్థాయి అవార్డు రావడం పట్ల హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ బి చందు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యామ్, ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ రఘోతంరెడ్డి, డివిజన్ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి శు భాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ లెక్చరర్ ప్రశంసా పత్రాన్ని అందుకున్న జూనియర్ లెక్చరర్



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి జనవరి 26:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఆదివారం రోజు జరిగిన 76వ గణతంత్ర దినోత్సవం కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ చేతుల మీదగా కోరుట్ల జూనియర్ కళాశాలకు చెందిన హిందీ జూనియర్ లెక్చరర్ డాక్టర్. ఎండి. ఇమ్రాన్ ఖాన్ ఉత్తమ లెక్చరర్ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈయన గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కొడిమ్యాల రాయికల్ కళాశాలలో హిందీ లెక్చరర్ గా పనిచేసి అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ప్రభుత్వ కళాశాలలో చదువుకున్న పలువురు పెద విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించడం తో పాటు స్టడీ మెటీరియల్ అందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కోరుట్ల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎండి. గౌస్ రెహ్మాన్, తోటి అధ్యాపకులు, విద్యార్థులు, మిత్రులు అభినందనలు తెలియజేశారు

## 76 వ గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించిన కోరుట్ల జన సైనికులు



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి జనవరి 26:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో 76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కోరుట్ల పట్టణ జనసేన పార్టీ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఆ తదుపరి ప్రభుత్వ పాఠశాల లోని పిల్లలకు నోట్ బుక్స్, పెన్స్ మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ వేడుకలో జన సేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు వొడ్నాల రామారావు మరియు జన సైనికులు సాయి కృష్ణ,విజయ్, అనిల్, అభినవ్, సంజీవ్, రంజిత్, అరవింద్ వినయ్, సురేష్ ప్రశాంత్, రాకేష్ అధిక సంఖ్యలో జన సైనికులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను గోడకు కిందనే ఎగురవేసి అవమానం

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి జనవరి 26:** వనపర్తి జిల్లా మదనా పురం మండలం కేంద్రంలోని మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో 76 వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో సందర్భంగా జాతీయ జెండాను సరిగ్గా ఎగురవేయక పోవడంతో మధ్యలో గోడకు వ్రేలాడుతూ వ్రేలాడుతూ పోల్ కు చిట్ట చివరకు ఎగర వెయ్యకుండా అవమాన పరిచారు. తరువాత సరిచేసి పోల్ కు చివరి వరకు ఎగురవేశారు. మదనా పురం మండలం ఎంపీడీవో ప్రసన్న కుమారి జాతీయ జెండాకు అవమానం జరిగేలా నిర్లక్ష్యంగా ఉండడం పట్ల స్థానిక మండలం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ పథకాన్ని అవమానించడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారి నిర్లక్ష్యానికి నిదర్శనం అంటూ సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గోడకు కిందనే ఎగురవేసి జాతీయ జెండాను అవమాన పరిచారు నిబంధనలు ఉల్లంఘించారు.జాతీయ జెండాను ఎగురవేసే సందర్భాల్లో పాటించే నిబంధనల్లో పొరపాట్లు, తప్పులు,ఉల్లంఘనలకు పాల్పడితే,చట్ట ప్రకారం శిక్షార్హులు అవుతారని మేధావులు అంటున్నారు. భారత దేశానికి ఎందరో మహాత్ముల ప్రాణ త్యాగాలతో సంపాదించుకున్న స్వాతంత్ర చిహ్నాన్ని అగౌరవ పట్టడం ఆవిష్కరించడం విమర్శకు కారణమైంది. బాధ్యత గల అధికారులు జెండా ఆవిష్కరణలో నిర్లక్ష్యం వహించడం భారత దేశానికే అవమానమని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత



అధికారులపై చర్యలు చేపట్టాలని మండలం ప్రజలు కోరారు.

## మరిపెడ మండలంలోని అన్ని కార్యాలయాల్లో ఘనంగా గణతంత్ర వేడుకలు









– ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించిన అధికారులు

**షణ్ముఖ వెలుగు మరిపెడ మండలం ప్రతినిధి జనవరి 26:** మరిపెడ మండల వ్యాప్తంగా 76 వ గణతంత్ర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ఉదయాన్నే జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డి. సైదులు, స్పెషల్ అధికారి కిరణ్, మరిపెడ మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ కే. నరేష్ రెడ్డి, పోలీస్ స్టేషన్ లో సీఐ రాజ్ కుమార్ గౌడ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విజయ, వ్యవసాయ కార్యాలయంలో ఏడీఏ విజయ్ చంద్ర, ఏవో వీరా సింగ్, పీఏసీఎస్ కార్యాలయంలో డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మెన్ చాపల యాదగిరి రెడ్డి, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీ పీవో ఎల్లమ్మ, విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏఈ పావని, పలు కార్యాలయాల్లో జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో విద్యార్థులకు తహసీల్దార్ సైదులు నోట్ పుస్తకాలు అందించగా, సీనియర్ జర్నలిస్టు శ్రీరంగం శ్రీనివాస్, మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎండీ రియాజ్ పాషా విద్యార్థులకు అందించారు. ఆయా కార్యక్రమాల్లో మునిసిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి నాయక్, వైస్ చైర్మెన్ బుచ్చి రెడ్డి, కౌన్సిలర్ లు వీసారపు ప్రగతి శ్రీ పాల్ రెడ్డి, శ్రీను, రేఖ లలితా వెంకటేశ్వర్లు, భద్రయ్య, పానుగోతు సుజాతా వెంకన్న, బోడ పద్మ కోటేష్, ఊరుగొండ శ్రీను, బానోతు కిషన్, బోడ హతిరాం , ఎడెల్లి పరశురాములు, భిక్షం, గంధసిరి ఉపేంద్ర లింగమూర్తి, కౌసల్య గణేష్, కో ఆప్షన్లు ఉప్పల నాగేశ్వర్ రావు, షేక్ మక్సూద్, దేవర శెట్టి శ్రీలత లక్ష్మి నారాయణ, షేక్ ఖైరుణ్ హుస్సేన్, మునిసిపల్ సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ శరత్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవో సోమ్లా నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పాలన

– ఒక్కొక్కటిగా ప్రజల్లోకి తీసుకెళ్తాం

– ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్

**షణ్ముఖ వెలుగు మరిపెడ మండలం ప్రతినిధి జనవరి 26:** కాంగ్రెస్ అంటేనే నమ్మకమని, పేద బడుగు బలహీన వర్గాల కోసం నాటి నుంచి నేటి వరకు ప్రత్యేక చట్టాలు రూపొందిస్తూ వారి అభ్యున్నతికి పాటు పాడుతున్న పార్టీ కాంగ్రెస్ అని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. ప్రజా పాలనలో భాగంగా ఆదివారం ప్రభుత్వం అందిస్తున్న నాలుగు సంక్షేమ పథకాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద కాంగ్రెస్ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్ర పటాలకు క్షీరాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్ ముఖ్య అతిథిగా హాజరై క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్, మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్, మాజీ సర్పంచ్ పానుగోతు రాం లాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, మండల నాయకులు కోట వెంకట్ రెడ్డి, కొంపెల్లి సురేందర్ రెడ్డి, పెండ్లి శ్రీనివాస్ రెడ్డి, మెంచు అశోక్, గుండగాని వెంకన్న, సోమన్న, షేక్ యాకుబ్ పాషా, యూత్ అధ్యక్షుడు నరేష్, సర్వర్, తదితరులు పాల్గొన్నారు



## ప్రోటోకాల్ తప్పిన మున్సిపల్ కమీషనర్ పై చర్య తీసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి

**షణ్ముఖ వెలుగు, డోర్నకల్ ప్రతినిధి జనవరి 26:** మరిపెడ మున్సిపల్ పాలక మండలి వీడ్కోలు సమావేశం నిర్వహణ లో కమీషనర్ నరేష్ రెడ్డి ప్రోటోకాల్ తప్పి మాజీ ఎమ్మెల్యే కు అనుకూలంగా వ్యవహరించిన తీరు కడు శోచనీయం అన్నారు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, ఆదివారం నాడు ఆయన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత శాసనసభ్యులు రాంచందర్ నాయక్ అధికారికంగా పాల్గొనవలసిన పాలక మండలి వీడ్కోలు సమావేశాన్ని ఆదివారం నిర్వహించి అట్టి సమావేశానికి ఎమ్మెల్యే ఇచ్చిన సమయం కంటే ముందు మాజీ ఎమ్మెల్యే ను బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల ప్రతినిధులను పిలిచి ఎమ్మెల్యే రాకుండానే సభ ముగించి ప్రోటోకాల్ కు విరుద్ధంగా వ్యవహరించడం కడు శోచనీయమని కమీషనర్ శైలిని తాము తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు , ఈ సంఘటన పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్,కొండం దశరథం,కేకే ఇన్ఫ్రాస్ట్రక్చర్ యజమాని షేక్ ఖలీల్, ఖాదర్, ఎండీ అఫ్సర్, కుడితి నరసింహ రెడ్డి,కొంపెల్లి సురేందర్ రెడ్డి,కారంపూడి ఉపేందర్,వీసారపు శ్రీ పాల్ రెడ్డి, గుండా గాని వెంకన్న, దేవర శెట్టి లక్ష్మీనారాయణ ,బంక ప్రమోద్,గంధసిరి బిక్షపతి,ఎండీ సాజీద్,షేక్ యాకుబ్ జానీ,మహిముద్ పాషా, సర్వర్ పాషా, యాకుబ్ పాషా, కొండి సోమన్న, మండల యూత్ అధ్యక్షుడు బానోత్ నరేష్, గడ్డం మాల్సుర్,అనంతగిరి రవి, లక్ష్మణ్, అక్బర్, బల్లెం రవి తదితరులు పాల్గొన్నారు



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com